## సత్తా చాటిన తార విద్యార్థులు

**సంగారెడ్డి టౌన్, జూన్ 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవాల్లో పట్టణంలోని తారా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆయా అంశాల్లో ప్రతిభ చాటిన కళాశాల విద్యార్థులకు బహుమతులు అందచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ పేర్కొన్నారు. గ్రూప్ డాన్స్‌లో అర్చన బృంధం, డి త్రివర్ణ బృంధం, డిక్లమేషన్ పోటీల్లో హుమేరా షయిస్తాలు బహుమతులు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు అందచేశారన్నారు. ఎస్వైకె జిల్లా యూత్ అధికారి రంజిత్‌రెడ్డి, కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌యం ప్రవీణ, ఎన్ ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, విశ్వేశ్వర శర్మ, షరీఫ్‌మియా పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం




## చెట్టును ఢీ కొని వ్యక్తి మృతి

**బెజ్జంకి, జూన్ 30, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ చెట్టును ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. నంగునూర్ మండలం రాజగోపాల్‌పేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామంలోని తమ బంధువు ఇంటి వద్ద పండుగ నిమిత్తం వెళ్లి రాత్రి బస చేసిన అనంతరం ఉదయం తిరిగి స్వగ్రామానికి ప్రయాణం అవుతున్న క్రమంలో గాగిల్లాపూర్ గ్రామంలో గల రాజీవ్ రహదారిపై ది ్వచక్రవాహనాన్ని అజాగ్రత్తగా నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో వాహనం నుంచి ఎగిరి పడగా తలకు బలమైన గాయమవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతిని భార ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ కనకయ్య తెలిపారు.


వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## విశ్వ విద్యాలయం, కళాశాలలను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాలలో గల ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం-వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాలిటెక్నిక్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సిద్దిపేట రీజనల్ రింగ్ రోడ్డు విశ్వ విద్యాలయంకు కేటాయించిన భూమి పరిధిలో నుంచి వెళ్తుందని దీంతో కళాశాలలోని విభాగాలకు నష్టం జరుగుతుందని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎస్‌అర్‌అర్ మార్గాన్ని విశ్వ విద్యాలయం మధ్యలో ఉండడం వలన ఇబ్బంది ఉంటుందని మధ్యలో కాకుండా చివరి నుంచి వెళ్లేలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రణాళికలు రూపొందించాలని అర్‌అండ్‌బి ఇంజనీర్ అధికారులు, రూరల్ తహశీల్దార్, సర్వేయర్, ప్రిన్సిపల్, గ్రామ ప్రజాప్రతినిధులకు సూచించారు. మంత్రి హరీష్ రావు సమక్షంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రైతులకు రుణ మాఫీ వెంటనే చేయాలి


కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో సిఎం కెసిఆర్ రైతులకు తప్పుడు హామీలిచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే రైతులకు తీరని మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రైతు రుణ మాఫి చేసి రైతులను అదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను అదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో రైతు రుణ మాఫీ చేసి అదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అతివృష్టి, అనవృష్టితో రైతులు ఇబ్బంది పడకుండా ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చి అదుకుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 2లక్షల రైతు రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలతో పాటు రైతులకు, యువతకు, విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసం మహేందర్ యాదవ్, ఉడుత జయంత్, మీసం రాజు, నూనె రాజు, నాగరాజు, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి


శేఖర్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు గ్రామస్తులు తెలిపిన ప్రకారం... బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆకుల శేఖర్ (51)వ్యవసాయ పనులతో పాటు గ్రామంలో కరెంటు పనులు చేస్తుంటాడని తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలోని వాటర్ ట్యాంక్ మోటార్ చెడిపోగా మరమ్మత్తులు చేస్తున్నాడు ఈక్రమంలో ప్రమాదవశాత్తున శేఖర్ కు విధ్యుత్ పెద్ద లైన్ తీగెలు తగలడంతో విధ్యుత్ షాక్ గురయ్యాడని తెలిపారు. దీంతో అపస్మారక స్థితికి చేరుకున్న శేఖర్ ను యికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. ఆసుపత్రికి తీసుకరాగానే అప్పటికే ఆకుల శేఖర్ మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. విద్యుత్ షాక్ తో మృతి శేఖర్ కుటుంబసభ్యులను కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పి మనోధైర్యం కల్పించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేవారు.

## రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ

**న్యాల్‌కల్, జూన్ 30, ప్రభాతవార్త:** ఆహార భద్రత పథకంలో భాగంగా ఎన్‌ఎఫ్ఎస్ఎం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో శుక్రవారం రైతులకు ఉచితంగా విత్తనాలను పంపిణి చేశారు. గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాల్‌కల్ ఏఈఓ ఈనా రాథోడ్ రైతులకు మినుము, కంది, సోయ విత్తనాల మినికిట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో రైతులు వడ్డ ఈరణ్ణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉచితంగా విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

# నేడు గ్రూప్-4 పరీక్ష.. పకడ్బంధీ ఏర్పాట్లు


పరీక్ష కేంద్రం

**జిల్లా వ్యాప్తంగా 80 పరీక్షా కేంద్రాలు**
**హాజరు కానున్న 25980 మంది అభ్యర్థులు**
**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్**
**15 నిమిషాల ముందే గేట్లు మూసి వేత**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టిఎస్‌పిఎస్‌సి అధ్వర్యంలో ఈనెల 1న జిల్లాలో నిర్వహించే గ్రూప్-4 రాత పరీక్షకు జిల్లా అధికార యంత్రాంగం పకడ్బంధీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని సిద్దిపేట పట్టణంలో 36, చిన్నకోడూరు 3, గజ్వేల్ 14, జగదేవాపూర్ 1, హుస్నాబాద్ 8, బెజ్జంకి 2, చేర్యాల 4, కొండపాక 5, కుకునూర్‌పల్లి 1, దుబ్బాక 6 చొప్పున మొత్తం 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 80 పరీక్షా కేంద్రాలలో 25980 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష నిర్వహణకు గానూ 14 వందల మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టు పక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని అదేశించారు. మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులను బయట చెక్ చేసి తర్వాత బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ తీసుకొని అభ్యర్థుల ఫోటో గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతించనున్నారు. పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసి వేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఉదయం 9-45 తరా ్వత, మధ్యాహ్నం 2-15 తర్వాత పరీక్షా కేం ద్రంలోకి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించే ప్రసక్తి లేదంటున్నారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్, తదితర ఎలక్ట్రా నిక్ పరికరాలు అనుమతి లేదు. షూ వేసుకొని పరీక్ష కేంద్రానికి రావద్దన్నారు. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లూ, బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకరావాలన్నారు.

**సమస్యాత్మక సెంటర్లలో గట్టిబందోబస్తు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్**

కాగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్ష నిర్వహణపై పరీక్ష సెంటర్ల లైజన్ అఫీసర్స్, రూట్ అఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అదేశించారు. అభ్యర్థులకు సరిపడా వాహానాలను అందుబాటులో ఉంచాలని జిల్లా రవాణాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమస్యాత్మక సెంటర్‌లలో పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను అదేశించారు.


వర్గల్‌లో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

## తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**-కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల**

**వర్గల్, జూన్ 30 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా పర్యటించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెప్పకపోవడం కెసిఆర్ అసమర్థత అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. కెసిఆర్ తెలంగాణలో ఒర గబెట్టింది ఏమీలేదని, కుటుంబ పాలన కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ మొండి వైఖరికి స్వస్తి చెప్పి రైతులకు మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రాంమోహన్‌గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి నాయకులు నందన్‌గౌడ్, గురువారెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, బిజెవైఎం నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ ఆశ్రమాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల


కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మర్కుక్, జూన్ 30 (ప్రభాతవార్త):** 92వ ఆశాఢి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని భవానందపూర్ పాండురంగ ఆశ్రమాన్ని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చేరుకున్న మంత్రికి, ఎమ్మెల్యేలకు ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలుకగా శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామిని వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రితో పాటు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. అలాగే పాండురంగ ఆశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పురుషోత్తం రూపాలాకు ఆశ్రమ నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మం డల పార్టీ అధ్యక్షుడు రమేష్, సత్యనారాయణశర్మ, విఠల్ శర్మ, రసరాజశర్మ, శశిధర్‌శర్మ, వెంకటేశ్వరశర్మ, రాధాపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుంచి పోలీసు యాక్ట్ అమలు

**-ఎస్‌పి యం రమణకుమార్**

**సంగారెడ్డి టౌన్, జూన్ 30, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో జులై మాసం పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి యం రమణ కుమార్ పేర్కొన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. పోలీసు అధికారుల అనుమతి లేనిదే జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, సభలు నిర్వ హించదారిన సూచించారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే వారిపై, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్ప వని హెచ్చరించారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ జిల్లా ప్రశాంతంగా ఉండేలా తమ వంతు సహకరించాలని ఎస్‌పి యం రమణకుమార్ సూచించారు.

## యువ ఉత్సవాల్లో మునిపల్లి విద్యార్థుల ప్రతిభ

**మునిపల్లి, జూన్ 30, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోటీల్లో మునిపల్లి మండల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు యంగ్ రైటర్ విభాగంలో జిల్లా స్థాయిలో నిలువగా వేయి రూపాయల నగదుతో పాటు మెమోంటోను అందచేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఫోటో గ్రఫీలో చంద్రంపల్లి అక్షిత (10వ తరగతి) రెండవ స్థానాన్ని కైవశం చేసుకోగా 750 రూపాయల నగదుతో పాటు మెమోంటోను, ప్రశంసాపత్రాలను అందచేశారన్నారు. జిల్లా స్థాయిలో రెండు బహుమతులు అందుకున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటడం పట్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మున్నార్ ఆహ్మద్, వాజిద తబస్సుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**-పలు ఠాణాల్లో నిందితుడిపై కేసులు**
**- బైకులు, ఆటో, ల్యాప్‌టాప్ స్వాధీనం**


పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకుల దృశ్యం, ఇన్‌సెట్‌లో నిందితుడు చిన్న ప్రకాశ్

**రామచంద్రాపురం, జూన్ 30, ప్రభాతవార్త:** పార్కు చేసిన వాహనాలను చోరి చేయడంలో ఆరితేరిన చిన్న ప్రకాశ్ ఆటలను పోలీసులు ఆట కట్టించడంలో సఫలీకృతులయ్యారు. రామచంద్రాపురం సిఐ కె నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రాపురంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన చిన్న ప్రకాశ్ (28) పార్కు చేసిన వాహానాలను చోరీ చేస్తూ ఉంటాడన్నారు. ఈ నెల 21వ తారీఖున శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన శివరత్రి వెంకయ్య తన ఇంటి వద్ద పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరికి గురైందని ఈ నెల 26వ తేదీన రామచంద్రాపురం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయడం పోలీసులు ప్రత్యేక టీంలుగా ఏర్పడి చోరికి పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని నిందితుడి వద్ద నుంచి 8 ద్విచక్ర వాహానాలు, ఒక ఆటో, ఒక ల్యాప్ టాప్‌లను స్వాధీనం చేసుకుని నింధితుడిని నింధితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ పేర్కొన్నారు. నిందితుడు చిన్న ప్రకాశ్‌పై ఇది వరకే సైబరాబాద్‌లో 8 కేసుల్లో, సదాశివపేటలో 2 కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సిఐ వివరించారు. ఈ సందర్భంగా సిఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ తమ ఇండ్ల వద్ద సిసి కెమెరాలను బిగించుకోవాలని, తమ తమ వాహనాలను పార్కింగ్ స్థలాల్లోనే పార్కు చేసుకునేలా చూసుకోవాలని సూచించారు. మూడు రోజుల్లోనే కేసును చేధించిన సిఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ పి శశికాంత్, రామచంద్రపురం క్రైమ్ సిబ్బందిని మియాపూర్ ఎసిపి నరసింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**చిన్న పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు : సీపీ**

**సిద్దిపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీపీ శ్వేత అన్నారు. అపరేషన్ ముస్కాన్ నిర్వహణ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్, విద్యా, చైల్డ్ ప్రొటెక్షన్, హెల్త్ శాఖల అధికారులు, సిబ్బందితో శుక్రవారం సీపీ కార్యాలయంలో అమె సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టి చాకిరి, బిక్షాటన చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో దాడులు నిర్వహించాలన్నారు. బాలకార్మికులు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. వివిధశాఖల అధికారులు సమిష్టిగా అపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా చూడాలన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని చిన్న పిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మోహంలో చిరునవ్వులు చిందించేలా చూడాల్సిన బాధ్యత అందిరిపై ఉందన్నారు. బాల కార్మికులు కనిపిస్తే 1098 లేదా డయల్ 100 లేదా సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం వాట్సాప్ నంబరు 8712667100, ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదారాబాద్ 9440700906కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా అపరేషన్ ముస్కాన్ వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. సమావేశంలో పోలీసు, వివిధశాఖల అధికారులు రాము, బాలచందర్, దుర్గ, రఘుప తిరెడ్డి, కృష్ణ, మమత, భాస్కర్‌రెడ్డి, శంకర్, సాంబయ్య, డిసిపివో రాజలింగం, షీటీమ్, ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

# రూ.80లక్షలతో సిసి రోడ్డు పనులకు శ్రీకారం


రాంతీర్థంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, జూన్ 30, ప్రభాతవార్త:** మండల అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రాంతీర్థం, గుంజోటి, మిర్జాపూర్(బి), రాఘవాపూర్, హుసేన్‌నగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాణిక్‌రావు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మిర్జాపూర్(బి), రాంతీర్థం, గుంజోటి గ్రామాల్లో 80లక్షల రూపాయల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్లకు, హుసేన్‌నగర్‌లో 5లక్షలతో చర్చి ప్రహరి గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఎం చంద్రమ్మ, నిరంజ న్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, బ్యాత చెన్నమ్మ, సంతోషమ్మ, వెంకటేశం, శ్రీనివాస్, స్వామిదాస్, పాండురంగారావు పాటిల్, రాజేందర్‌రెడ్డి, మల్లికార్జున్, రత్నం, సుధాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సయ్యద్ మోహియోద్దిన్, భూమారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్‌పాసుల పంపిణీ

**పాపన్నపేట, జూన్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచిత బస్‌పాసులను పంపిణి చేశారు. పాఠశాలకు ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు విద్యను అందుకునేందుకు హాజరవుతూ ఉంటారు. పాఠశాలలో విద్యను ఆర్జించే విద్యా ర్థులకు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ చౌదరి బస్‌పా సులను అందచేశారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యను అందుకుంటున్న బాలికలకు, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదు వకుంటున్న బాలురకు ఉచిచంగా తమ తమ గ్రామాల నుంచి పాపన్న పేటకు చేరేలా ఉచితంగా బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. పాఠశాలలో అర్హులైన విద్యార్థులందరికి ఉచిత బస్‌పాసులను పంపిణి చేస్తామని ఆర్టీసి అధికారి ప్రభాకర్ పేర్కొన్నారు. పిడి చంద్ర మోహన్, ఉపాధ్యాయులు జరీనా, సుభాష్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం



లబ్దిదారునికి ఎల్‌వోసి అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

## ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, జూన్ 30 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిటీ సంజీవిని వంటిదని ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. గాజుల రామారం సర్కిల్ పరిధి చంద్రగిరినగర్‌కు చెందిన ఎస్.రాజు కూతురు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆశ్రయించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2.50లక్షల రూపాయలను మంజూరు చేయించారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు ఎల్‌వోసిని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయ్‌రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిలో సీపీఆర్ ఉపయోగం ఉంటుంది

## కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, జూన్ 30 ప్రభాతవార్త : సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నెక్ట్స్ జనరేషన్ లీడర్షిప్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ మధ్య కాలంలో పెరిగిపోతున్న గుండేపోటు మరణాల నివారణకు కార్పొరేటర్ సామల హేమ నెక్ట్స్ జనరేషన్ లీడర్షిప్ వారితో చర్చించి సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ అత్యవరస పరిస్థితిలో సీపీఆర్ చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. గుండేపోటు వచ్చిన వ్యక్తికి ఇలాంటి ప్రక్రియ జరుపడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందన్నారు. ప్రతి ఒక్కరు సీపీఆర్ చేయడం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హెల్త్‌క్యాంపులో దాదాపు వందమంది పరీక్షలు జరిపించుకొని చికిత్సలు తీసుకున్నారు. ఈ కార్యాక్రమంలో నెక్ట్స్ జనరేషన్ లీడర్షిప్ ఆర్గనైజర్ దీపిక, నేతలు అనిత, సరోజ, అరుణ, లక్ష్మీ, అర్చన, పద్మ పాల్గొన్నారు.

# బేగంపేటలో మైనార్టీ ఖబరస్థాన్‌కు 3 కోట్ల నిధులు మంజూరు

## నేడు గ్రేవ్ యార్డ్ పనులను ప్రారంభించనున్న మంత్రి తలసాని

బేగంపేట జూన్ 30, ప్రభాతవార్త : అది నగరానికి నడిబొడ్డున ఉన్న బస్తీ.ఆ బస్తీలో ఎవరైనా చనిపోతే ఖననం చేసేందుకు జాగా లేక వారు అనేక రకాలుగా అవస్థలు పడ్డారు.చనిపోయిన వారి మృతదేహాలతో వారు ధర్నాలు చేసారు. ఏళ్లు గడిచాయి.ప్రభుత్వాలు మారాయి.నాయకులు మారారు.అయినా వారి సమస్యను పరిష్కరించలేక పోయారు. ఈ సమస్యను తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారి ఇబ్బందులను తొలగి పోయేలా చూస్తానంటూ మాట ఇచ్చారు.కొద్ది రోజుల క్రితమే ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో 2 ఎకరాల స్థలాన్ని గ్రేవ్ యార్డు నిర్మాణం కోసం కేటాయించారు.అధికారులను రప్పించి దగ్గరుండి ఆ స్థలాన్ని శుభ్రం చేయించారు.కొద్ది రోజుల వ్యవధిలోనే ఆ స్థలంలో ఖబరస్థాన్ నిర్మాణ పనులను చేసేందుకు ప్రభుత్వం నుంచి మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు.ఈ విషయం తెలుసుకున్న ముస్లీం మైనార్టీలు హర్షం వ్యక్తం చేసారు.మంత్రి తలసానిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.

**నేడు ఖబరస్థాన్ పనులు ప్రారంభించనున్న మంత్రి..** ఎన్నో ఏళ్ల బేగంపేట ముస్లీం మైనార్టీల ఖబరస్థాన్ కల సాకారం నేడు సాకారం కాబోతుంది.సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఖబరస్తాన్ పనులను మంత్రి శనివారం అధికారులతో కలిసి ప్రారంభించనున్నారు.

# దళిత బంధుతో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు

## డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, జూన్ 30 ప్రభాతవార్త: దళిత బంధుతో ఎంతో మంది జీవితాల్లో ప్రభుత్వం వెలుగులను నింపిందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. దళిత బందు లబ్దిదారులు లబ్దిపొంది యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తార్నాక డివిజన్ లబ్దిదారులు వార్షికోత్సవ కార్యక్రమాన్ని లాలాగూడ సాయిబాబా, అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. లబ్దిపొందిన వారు సంతోషంగా ఉండటాన్ని చూస్తే ఆనందం వ్యక్తం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు స్టాలిన్ కృష్ణవేణి, లింగం, బల్‌రాం, గిరి, యాదగిరి, గాయత్రి, విజయ్, అనుసూర్య,మధుబాబు, గుండెల్లి మధుకర్, పరుశురాం, ఎర్రనాగు, శివ శంకర్, ప్రదీప్, మహేష్, మల్కారి పద్మతో పాటు కార్పోరేటర్ రాసూరి సునిత, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్ యాదవ్, చంద్రమౌళి గౌడ్, జింకల మల్లేష్, కృష్ణస్వామి, వార్డు మెంబర్లు వంజరి వెంకటేష్, యాదగిరి, రాజేష్ వైష్ణావ్, ఊర్మిళ, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# జవహార్‌నగర్ కమ్యునిటీ హాల్‌ను కమిటీకి అప్పగించాలి



ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసిన ఎస్సార్టీ జవహార్‌నగర్ వ్యాయామ శాల, ఆటస్థలము, కల్యాణమండపం పరిరక్షణ కమిటీ సభ్యులు

## ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు విజ్ఞప్తి చేసిన కమిటీ సభ్యులు

చిక్కడపల్లి, జూన్ 30 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహార్‌నగర్ కమ్యునిటీ హాల్‌ను ప్రస్తుమున్న కమిటీకి అప్పగిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సార్టీ జవహార్‌నగర్ వ్యాయామశాల, ఆటస్థలము, కల్యాణమండపం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నర్మెట్ట మల్లేష్ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం కమిటీ సభ్యులు గుండు నాగేశ్వరరావు, గాంధీనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, గుండు జగదీశ్వర్, పి.శ్రీనివాస్, నర్మెట్ట శ్రీహరి, నాగులు, గుండు మహేందర్ తదితరులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. జిహెచ్ఎంసి ఆధీనంలో ఉన్న కమ్యునిటీ హాల్‌ను అధికారులు రూ.10వేలు వసూలు చేస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని, ?ఇందులో వివాహాలు చేసుకోవడానికి వచ్చిన వారు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, తమ కమిటీకి కమ్యునిటీ హాల్‌ను అప్పగిస్తే అధునాత వసతులతో అందరికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగు సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ముఠాగోపాల్ అధికారులతో సంప్రదింపులు జరిపి తగిన విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఇనుపకడ్డీ తగిలి విద్యార్థికి కరెంట్ షాక్

## తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లోని ఓఇంటర్నేషనల్ స్కూల్‌లో దారుణం జరిగింది. పాఠశాలలో అడుకుంటున్న విద్యార్థి విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. భోజన సమయంలో ఈఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. బాధిత విద్యార్థిని ఆసుపత్రిలో చేర్పించగా.చికిత్స కొనసాగుతుందని వెల్లడించారు. మెరిడియన్ స్కూల్‌లో హసన్ అనే విద్యార్థి 11వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలో పిల్లందరూ ఆటలాడుతున్నారు. ఈక్రమంలో పక్కనే ఉన్నట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న ఓఇనుప కడ్డీకి తగిలాడు. దీంతో విద్యుత్ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ఆసుపత్రిలో చేర్పించారు. 45నుంచి 50శాతం వరకు గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. ఇప్పటికే రెండు సర్జరీలు చేశామని పేర్కొన్నారు. ఈఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజ

యూసుఫ్‌గూడ, జూన్ 30, ప్రభాతవార్త : మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారదా శంకరమఠంలో శ్రీశారదాంబ పంచలోహ విగ్రహ ప్రతిష్టానంతరం ఆలయంలో అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జులై 1 శనివారం ఉదయం 7గంటల నుంచే గురువందనం, గోపూజ, మండపారదన, లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం, 2వతేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచే మూడువందల మంది సువాసినులచే కుంకుమార్చన, ఉంటుందని దీనికి ముఖ్య అతిధులుగా బ్రహ్మశ్రీ చిర్రావూరి శివరామకృష్ణ శర్మ, కాకునూరి సూర్యనారాయణ, సాగి కమలాకర శర్మ, పశర్లపాటి శ్రీనివాసబంగారయ్య శర్మ, డాక్టర్.కె.అనంతలక్ష్మీ పాల్గొంటారని పేర్కొన్నారు.

# శరవేగంగా అభివృద్ధి పనులు

## పన్నాల దేవేందర్ రెడ్డి



మల్లాపూర్ డివిజన్‌లో బీటీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, జూన్ 30 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయని కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నాగలక్ష్మినగర్ కాలనీలో నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డు పనులను ఆయన శుక్రవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ను ప్రణాళికతో అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్లుతున్నా మన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే ఆసమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శ్రవంతి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ బిక్షపతి నాయకులు పైళ్ల ప్రవీణ్, పీజీ సుదర్శన్, దుల్మిట్టాదయాకర్ రెడ్డి, మెండ రఘు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ డివిజన్‌లోని పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## జిహెచ్ఎంసి అధికారులను కోరిన కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

సైఫాబాద్, జూన్ 30 ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా హిమాయత్‌నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్‌లోని జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డికి ఆమె వినతి పత్రాన్ని అంజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీ రామన్‌గౌడ్ మాట్లాడుతూ డివిజన్‌లో చంద్రనగర్‌లో నూతనంగా కమ్యూనిటిహాల్ నిర్మాణాన్ని చేపట్టాలని, అలాగే డివిజన్‌లోని వివిధ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆమె కమీషనర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు శారద తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి

నాచారం, జూన్ 30 ప్రభాతవార్త: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హబ్సిగూడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వార సీఎం కేసీఆర్ ఎంతో మందిని ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రడెఇ్డ, గరిక సుధాకర్, నాచారం డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, పిట్టల నరేష్ ముదిరాజ్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సభ

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: మాతావాకర్స్ క్లబ్(నల్లకుంట), గాయత్రి మహిళా వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవా న్ని పురస్కరించుకుని ఈ రంగంలో విశేషంగా కృషి చేసిన వైద్యులను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులఉ లింగాప్రకాశ్, అల్లాడి శ్రీనివాస్, కోశాదధికరి ఉదయ్‌చంద్, ముఖ్యసలహాదారు రామలింగేశ్వరరావు వివరించారు.

# బోనాల పండగకు పోచమ్మ దేవాలయంను సిద్ధం చేస్తున్నాము

## బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

నార్సింగి, జూన్ 30 ప్రభాతవార్త : వచ్చే బోనాల పండగకు భక్తులకు మహిమాన్విత పోచమ్మ అమ్మ వారి ఆలయంను సిద్ధం చేస్తున్నామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుర ప్రముఖులందరితో కలిసి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న ఫ్లోరింగ్, పేయింటింగ్ పనులను రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా మారిన పోచమ్మ తల్లికి పుర ప్రముఖులు, గ్రామ ప్రజలందరి ఆర్థిక సహాయంతో నూతన దేవాలయంను నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలిచ్చిన విరాళాలను ఏరోజుకు ఆరోజు ప్రకటించి, పూర్తి పారదర్శకంగా ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీపైసాకు లెక్క రాసిపెట్టామని వివరించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అమ్మవారి మహిమ, కరుణా, కటాక్షాలతో బోనాల పండగ వరకు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శతాబ్దాల కాలంగా వర్షాకాంలో వచ్చే అంటు వ్యాధుల నుంచి గ్రామ ప్రజలను రక్షిస్తు వస్తుందని, ప్రతీ ఏటా ఆషాడమాసంలో వైభవంగా బోనాల వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు నర్సిహామ్రెడ్డి, యాదిరెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,రాజిరెడ్డి,కుమార్ యాదవ్,సదానందంగౌడ్, దశరథ్, అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హైదర్షాకోట్‌లో బోనాల ఉత్సవాల కోసం ముస్తాబవుతున్న పోచమ్మ దేవాలయం పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

# కార్వాన్ సబ్జిమండిలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లు

## సౌత్ అండ్ వెస్ట్ జోన్ డిసిపి కిరణ్ కారే

మెహిదీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త : కార్వాన్ సబ్జిమండిలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం సౌత్ అండ్ వెస్ట్ జోన్ డిసిపి కిరణ్ కారే పరిశీలించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలు జరిగే దేవాలయాలు, తొట్టెల ఊరేగింపు, ఏనుగు అంబారి ఊరేగింపు ప్రదేశాలలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని నల్లపోచమ్మ - మహంకాళి ఉమ్మడి దేవాలయాల కమిటీ చైర్మన్ ప్యాట నందకిషోర్ పోలీస్ అధికారులను కోరారు. జులై 2వ తేదీన కార్వాన్ సబ్జిమండి నుంచి గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొట్టెల ఊరేగింతో గోల్కొండ కోటకు వెల్లడం జరుగుతుందని వివరించారు. తొట్టెల వెల్లే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వివిద శాఖల అధికారులను కోరారు. అనంతరం దేవాలయ పరిసరాలతో పాటు తొట్టెల వెల్లే మార్గాలను పరిశీలించారు. ఆయన వెంట గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్, కుల్సుంపు సీఐ అశోక్ కుమార్, టప్పాచబుత్ర సీఐ శ్రీనివాస్ పాటు దేవాలయాల ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, సలహాదారులు బుర్రా వేణుకుమార్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాంసుందర్, గాండ్ల నీరంజన్ బాబూ కమిటీ సభ్యులు దొర్తుల శ్రీనివాస్, గుడుమని చంద్రకాంత్‌లు ఉన్నారు.

# దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు

## జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్



కార్మిక నగర్‌లో కల్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న శాసనసభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్ గూడ, జూన్ 30, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని హైదరాబాద్ జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. శుక్రవారం రహ్మత్‌నగర్ కార్మిక నగర్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యాభైఎనిమిది మంది లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని మహిళల కోసం కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కేసీఆర్ కిట్ తదితర పథకాలను ప్రవేశపెట్టారు. నియోజకవర్గం అభివృద్ధికోసం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలంతా టిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, నజీర్, బషీర్, రవి శంకర్, సాబేర్, ముబీన్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో శాంతిని పున:స్థాపించాలి

సైఫాబాద్, జూన్ 30 ప్రభాతవార్త: మణిపూర్‌లో తెగల మధ్య జరుగుతున్న హింసకు తెరతీసి వందలాది మంది మృతికి, వేలాది మంది నిరాశ్రయులు కావడానికి కారణమైన కే oద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమానుష వైఖరి నశించాలని, హింసకు కారణమైన వారిపైన చర్యలు తీసుకోవాలని, శాంతిని పున:స్థాపించాలని ఎస్‌యుసిఐ (సి) పార్టీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.మురహరి డిమాండ్ చేశారు. మణిపూర్ హింసాత్మక ఘటనల నేపధ్యంలో పార్టీ చేపట్టిన అఖిల భారత నిరసన దినం కార్యక్రమంలో భాగంగా ఎస్‌యుసిఐ (సి) పార్టీ శుక్రవారం బషీర్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా సి.హెచ్.మురహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వం రెండు ముందస్తు ప్రణాళిక, పూర్తిస్థాయి మద్దతుతో గత మే నెల 3వ తేదీన మణిపూర్ రాష్ట్రంలో ఘోరమైన మతపరమైన జ్వాలలు రేగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మారణహోమంలో వందలాది మంది ప్రాణాలను కోల్పోయారని, వేలాది మంది నిరాశ్రయులైనారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తాం

## హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు

హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, ముఖ్యఅతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొంటారని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయా పథకాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని మోర్చల నాయకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పోటీపరీక్షల విద్యార్థులకు ప్రామాణిక గ్రంథం తెలంగాణ ప్రముఖ కవులు, కావ్యాలు

## తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహాన్‌రావు



తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథ రచయితను సత్కరిస్తున్న వకుళాభరణం, గౌరీశంకర్, అమ్మంగి, నాళేశ్వరం తదితర అతిథులు

రవీంద్రభారతి, జూన్ 30 ప్రభాతవార్త : తెలంగాణ సాహిత్యం, కవుల్లో ఉన్నటువంటి అజరామరమైన సాహిత్య సృష్టిని సమాజానికి అందించి మనం వెనుకబడిలేమని, సాహిత్య విలువలు చాలా గొప్పవైవని చెబుతూ డా. వద్దేపల్లికృష్ణ రచించిన తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథం ఆవిష్కృతం కావడం చాలా ఆనందంగా ఉందని, పిహెచ్‌డి., సివిల్ సర్వీసెస్, వివిధ పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రామాణిక గ్రంథంగా మలిచారన్న తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఇదొక గొప్ప ప్రయోగం, ప్రతిష్టాత్మకం, ఇలాంటి ప్రయత్నాలు మరిన్ని చేయాలని, తెలంగాణ జనజీవనం ప్రతిబింబించే విధంగా గ్రామీణ చిత్రాన్ని అక్షరరూపంలో తీసుకువచ్చేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. స్వచ్ఛమైన కవిత్వం, కావ్యాలు, రచనలు చేయాలంటే ముందు స్వచ్ఛమైన మనస్సు, సాహిత్యంపై పట్టు, మమకారం ఉండాలని, అందుకు నిదర్శనమైన వద్దేపల్లికృష్ణ రచించిన ఈ గ్రంథం తార్కాణంగా నిలుస్తుందని జూలూరు గౌరీశంకర్ అభివర్ణిస్తూ త్వరలో ఇంటింటికీ పుస్తకం అనే రోజులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కలహంసి ఆర్ట్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ రచయిత, కాళోజీ పురస్కార గ్రహీత డా. అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన ప్రముఖకవి, విమర్శకుడు డా. వద్దేపల్లికృష్ణ రచించిన తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథ పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు గౌరవ అతిథులు జూలూరు గౌరీశంకర్, డా. మామిడి హరికృష్ణ, డా. నాళేశ్వరం శంకరం, డా. ఆచార్య ఫణీంద్ర, అయినంపూడి శ్రీలక్ష్మి, చిక్కా రామదాసు, చౌదూరి నరసింహారావు తదితరులతో కలిసి తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథ రచయిత డా. వద్దేపల్లికృష్ణను ఘనంగా సత్కరించి, అభినందించి ప్రసంగించారు.

# బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలి : మంత్రి తలసాని



సమావేశంలో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త: ఆషాడ మాసంలో జరిగే బోనాలను పురస్కరించుకుని అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం నాడిక్కడ దేవాలయం ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబర్‌పేటలోని శ్రీమహంకాళీ అమ్మవారి ఆలయం వద్ద జులై 16వ తేదీన నిర్వహించే బోనాల ఉత్సవాలకు వారం రోజుల ముందే ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం చెక్కుల పంపిణి చేస్తామన్నారు. వచ్చేనెల 10, 11 తేదీలలో 16న బోనాల ఉత్సవాలు నిర్వహించే ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామన్నారు.ఈ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని ఏలాంటి అటంకాలు జరగకుండా వివిధ శాఖల నేతృత్వంలో ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరు గుతుందన్నారు. వాహనం దారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసులు చూసుకుంటారని, విద్యుత్ సరఫారాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, మంచినీటిని అందుబాటులో ఉంచుతున్నామని మంత్రి తలసాని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేట ర్లు పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, ముఖ్య సలహాదారు దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ జ్ఞానేశ్వర్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, సభ్యులు రాజు, మల్లికార్జున్‌గౌడ్, గడ్డం శ్రీధర్‌గౌడ్, సుధాకర్, కిషోర్, వివిధ శాఖల అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాడి త్రిరాత్రి మహోత్సవాలు



పూజల్లో పాల్గొన్న దేవాలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్, జూన్ 30 ప్రభాతవార్త : పురా నాపూల్ గల్బవీధిలోని శ్రీ విఠలేశ్వరస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా మూడు రోజుల పాటు జరిగిన ఆషాడి త్రిరాత్రి మహోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి శ్రీ రుక్మిణీ సమేత విఠలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం,ఉత్సవ విగ్రహాల పల్లకి సేవా శోభాయాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.మందిరం నుంచి ప్రారంభమైన స్వామి వారి ఊరేగింపు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగాన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంది. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్,యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ.సుందర్‌రెడ్డి,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తిరుపతి శివకుమార్,శ్రీ విఠలేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పుస్తె శ్రీకాంత్,అధ్యక్షులు విష్ణుగౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఠాకూర్ రంజిత్‌సింగ్,కోశాధికారి మహేష్ యాదవ్,ప్రతినిధులు సందీప్ గౌడ్, సాయిగౌడ్,వాసు శ్రీ విఠలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిరం ఆవరణలో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.




నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

# గ్రూప్ 4 పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 4 పరీక్షలకు హాజరయ్యే వారి కోసం టీఆర్‌టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్. రాంమోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్ 4 పరీక్ష రాసే అభ్యర్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

# యువత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి



కేఫ్ పాలిటిక్స్‌లో పాల్గొన్న యువకులు

కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్తః యువత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని బహుళజాతీ కంపెనీలలో ఉద్యోగాలు సాధించుకోవడం అవసరమని టీఎస్ఎండీసీ చైర్మన్ క్రిశాంక్ తెలిపారు. కంటోన్మెంట్ 7వ వార్డులోని ఓ కేఫ్‌లో 8వ కేఫ్ పాలిటిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో యువతకు స్థానిక సమస్యలు, రాజకీయాలు, బహుళజాతీ సంస్థల్లో ఉన్న ఉద్యోగాలు, వాటిని పొందడంలో అనుసరించాల్సిన మెళకువలను యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ కేఫ్ పాలిటిక్స్ యువతకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.



బొల్లు రాముయాదవ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న నాయకులు

## అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా అధ్యక్షుడిగా బొల్లు రాముయాదవ్

**సిద్దిపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణానికి చెందిన విద్యావంతుడు, సామాజిక సేవకుడు బొల్లు రాముయాదవ్ అఖిల భారతయాదవ మహాసభయువత జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు అఖిల భారతయాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబు రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ సమక్షంలో రాష్ట్ర యువత అధ్యక్షుడు ఐలబోయిన రమేష్ యాదవ్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా అధ్యక్షుడు బొల్లు రాముయాదవ్ మాట్లాడుతూ అ ంకిత భావం, చిత్తశుద్దితో యాదవ యువతకు సేవచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన, సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కార్యద ర్శులు,నాయకులు మామిడ్ల ఐలయ్యయాదవ్, మల్లేశంయాదవ్, అయిలేష్ యాదవ్, తిరుపతియాదవ్, వెంకటేష్‌యాదవ్, బాలమల్లు యాదవ్, గణేష్ యాదవ్, కుమార్‌యాదవ్, ఎద్దు యాదగిరి యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, నర్సింలుయాదవ్, కిరణ్‌యాదవ్, రవియాదవ్, ఎల్లంయాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాగరాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే బిజెపి ధ్యేయం


మాట్లాడుతున్న సబే ఇంద్రన్

**హుస్నాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే బిజెపి ధ్యేయం అని బిజెపి అల్పకాలిక విస్తారిక్ సబే ఇంద్రన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6,19,20వ బూత్ స్థాయి కార్యకర్తలతో మేరా బూత్ సబ్‌సే మజ్ బూత్ కార్యక్రమానికి హాజరై కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్య క్రమంలో ఫిలిమ్ సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, పార్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, నాయకులు స్వరూప,మహేష్కర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో పౌరహక్కుల దినోత్సవం


మాట్లాడుతున్న ఎంపిటిసి శ్రీనివాస్

**అక్కన్నపేట, జూన్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామవరం గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి హాజరైన ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని కులాలు విభేదాలు లేకుండా సోదరభావంతో కలిసి ఉండాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత,గిరిజనుల అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజు, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

## అఖిల భారత విశ్వకర్మ పరిషత్ నూతన కార్యవర్గం


నూతన పాలకవర్గం

**హుస్నాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** అఖిల భారత విశ్వకర్మ పరి షత్ హుస్నాబాద్ మండల,పట్టణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎగ్గోజు సుదర్శనచారి, ఉపాధ్యక్షులుగా ఉప్పుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశా ధికారి గా భాస్కరచారి, సహాయకార్యదర్శిగా రవిందర్, పట్టణ అధ్యక్షుడిగా చెన్నోజు నాగభూషణం, ఉపాధ్యక్షులుగా ఎగ్గోజు కనుకయ్య, కోశాధికారిగా కూరెళ్ల శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శిగా పోలోజు రాజు, సహాయ కార్యదర్శిగా సదానందం, కార్యవర్గ సభ్యులుగా అనంతరాజం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## మండలంలో గాధ షార్ట్ ఫిలిం షూటింగ్

**తొగుట, జూన్ 30, ప్రభాతవార్త :** గాధ షార్ట్‌ఫిలిం మండల పరిధిలోని గుడికందుల, ఘనాపూర్, వర్ధరాజుపల్లి, మిరుదొడ్డి మండల కేంద్రంలో వారం రోజులుగా షూటింగ్ కొనసాగింది. గాధ షార్ట్‌ఫిలింలో మిరుదొడ్డి సర్పంచ్ రాములు, జర్నలిస్టులు సాయికుమార్, కృష్ణగౌడ్ నటించారు. ఈ సందర్భంగా దర్శకుడు అచ్యుత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ పంచాయతీ నేపథ్యంలో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు చివరికి చట్టం నేటి సమాజంలో జరుగుతున్న తీరు మీద ఈ చిత్ర కథ కొనసాగుతుందన్నారు.త్వరలోనే సినిమాను విడుదల చేస్తామన్నారు.

## ఘనంగా ముగిసిన 92వ ఆశాడి ఉత్సవాలు

**మర్కుక్, జూన్ 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని భవానందపూర్ లోగల శ్రీ పాండురంగాశ్రమంలో వారం రోజులుగా జరుగుతన్న 92వ ఆశాడి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆశ్రమంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు ఆశ్రమానికి విచ్చేసిన భక్తులక మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆశ్రమంలో అన్నం రాశులుగా పోసి చాటలతో భక్తులకు వడ్డించడం ఇక్కడ ప్రత్యేకత. ఉత్సవాలు చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆశ్రమానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణశర్మ, విఠల్‌శర్మ, రసరాజశర్మ, శశిధర్ శర్మ, వెంకటేశ్వరశర్మ, రాధాపతిశర్మ, మండల రైతుబంధు అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగరాజు, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


పాండురంగ ఆశ్రమంలో భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం


తొగుటలో సాయిచంద్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలో మౌనం పాటిస్తున్న పాలకవర్గ సభ్యులు

# సాయిచంద్‌కు ప్రజా సంఘాల ఘన నివాళి

**సిద్దిపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** ఉద్యమకారుడు, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి బాధరకమని పలు ప్రజా సంఘాల నాయకులు అవేదన వ్యక్తంచేశారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ లో శుక్రవారం విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యం లో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు పోచబోయిన శ్రీహరియాదవ్, పి.శంకర్, ఎస్.వి.శ్రీకాంత్ మాట్లా డుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ క్రియాశీలక పాత్ర పోషించడాన్నారు. చిన్న వయసు లో గుండెపోటుతో మృతి చెందడం విచారకరమని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయ కులు ఐలయ్య, ఎల్లన్న, మాలమహానాడు నాయ కులు దేవయ్య, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్, నాయకులు భీమ్ శేఖర్, ఎల్లేష్, కిరణ్, చిప్పల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేటలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో...**

**గజ్వేల్ టౌన్, జూన్ 30 (ప్రభాతవార్త):** ఉద్యమకారుడు, కవి, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి బాధాకరమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజ మౌళి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యా లయంలో పాలకవర్గం సమక్షంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించి నివా ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే సాయిచంద్ మృతి చెందడం ప్రజలను ఎంతో బాధకు గురిచేసిందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్ అధ్యక్షతన పాలకవర్గ సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కన కయ్య, పంబాల అర్చన శివకుమార్, శీర్ల శ్యామల మల్లేశ్‌యాదవ్, బబ్బూరి రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్యారాణి శ్రీధర్, ఎంఎ. రహీం, గంగిశెట్టి చందన రవీందర్, అత్తెల్లి శ్రీని వాస్, అల్వాల బాలేష్, షహనాజ్ సమీర్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, షరీఫా ఉమర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**

**తొగుట, జూన్ 30, ప్రభాతవార్త :** ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతితో తెలంగాణ గొప్ప కళాకారున్ని కోల్పోయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. తొగుటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలం గాణ ఉద్యమంలో నేడు అభివృద్ధిలో సాయిచంద్ చెరగని ముద్రవేశారన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హరికృష్ణారెడ్డి, దోమల కొమురయ్య, సిరి నేని గోవర్ధన్‌రెడ్డి, వేల్పుల స్వామి, కంది రాంరెడ్డి, కుంబాల శ్రీనివాస్, బక్క కనకయ్య, మాదాసు అరుణ్‌కుమార్, సుతారి రమేష్, సిలివేరి శ్రీనివాస గౌడ్, తగరం అశోక్, ఎల్లయ్య, చెరుకు లక్ష్మారెడ్డి, రడం భాస్కర్‌గౌడ్, అంజనేయులు, కిష్టారెడ్డి, బిక్షపతి, ప్రశాంత్, బాలరాజు, రాంబాబు, భాను, చరణ్, కుమార్ పాల్గొన్నారు.


పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎంఈవో దేశిరెడ్డి

## పోటీ ప్రపంచానికి తగ్గట్టు విద్యార్థులను తయారుచేయాలి : ఎంఇవో

**హుస్నాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** పోటీప్రపంచానికి తగ్గట్టు విద్యార్థు లను తయారుచేయాలని మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డి అన్నారు. శుక్ర వారం పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు 22 స్యామ్‌సంఘ్ గెలాక్సీ ట్యాబ్‌లను అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రపంచానికి తగ్గట్టు విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బండారి మనీల, పోతారం కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు రాజ్‌బహదూర్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్‌గా ఐరేని రవీందర్‌గౌడ్

**రామాయంపేట, జూన్ 30, ప్రభాతవార్త :** లయన్‌స్టిక్ ఇయర్ 2023-24 కు సంబంధించి జోన్ చైర్మన్‌గా లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహ బంధు సభ్యుడు ఐరేని రవీందర్‌గౌను డిస్టిక్ గవర్నర్ లక్ష్మి నియమించారు. జూలై 1 నుంచి 2024 జూన్ 30వరకు ఈ నియామకం వర్తిస్తుంది. లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట, చేగుంట, తూప్రాన్, రామాయంపేట స్నేహబంధు క్లబ్బులను విరివిగా సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహిస్తూ నాలుగు క్లబ్బులను అనుసంధానం చేస్తూ జోన్ చైర్మెన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ విషయమై మాట్లాడుతూ జోన్ చైర్మెన్ ఐరేని రవీందర్ గౌడ్ తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు గవర్నర్ లక్ష్మిగారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ సురేఖ

**నర్సాపూర్, జూన్ 30.ప్రభాతవార్త:** ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ సురేఖ హెచ్చరించారు. శుక్రవారం నర్సాపూర్‌లోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఎరువులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న డిఏపి, యూరియా వంటి ఎరువుల స్టాక్ వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడిఏ సురేఖ మాట్లాడుతూ రైతుల పంటలకు సంబందించిన ఎరువులను యూరియా, డిఏపి వంటి ఎరువులను అధిక ధరలకు అమ్మవద్దని ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని సూచించారు. అంతేగాక నాణ్యమైన ఎరువులు కల్తీలేకుండా చూడాలని ఏడిఏ సురేఖ తెలిపారు.ఒక వేళ ఎవ్వరైన ఫర్టిలైజర్ డీలర్లు అధిక ధరలకు అమ్ముతున్నారని తెలితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


నర్సాపూర్‌లో ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడిఏ సురేఖ


చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## బిజెపితోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

### పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

**చిన్నశంకరంపేట, జూన్ 30, ప్రభాతవార్త:** బిజెపితోనే అన్ని వర్గాల అభి వృద్ధి సాధ్యం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శుక్ర వారం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన తాత్కాలిక విస్తారక్ కు తమిళనాడు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతున్న రాబోయే ఎన్నికల్లో పార్టీ నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల, జిల్లా నాయకులు సురేష్‌గౌడ్, దశరథం, రాజు యాదవ్, ఆకుల రాజు, సురేష్, మహేష్, మూర్తి శంకర్, పార్టీ కార్యర్తలు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి : ఎంపిపి

**చిన్నశంకరంపేట,జూన్ 30, ప్రభాతవార్త:** బడీడు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలోచేర్పించాలని ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి అంబాజీపేటలోని ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఆట,పాటల రూపంలో అర్థమయ్యేలా పాఠాలను బోధించాలన్నారు. అనంతరం పాఠశాలలోని సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 30, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. 2వ వార్డు పరిధిలోని కోమటిపల్లి తండాకు చెందిన ఇద్దరికి, 7వ వార్డు పరిధిలోని గొలిపర్తి గ్రామానికి చెందిన ఒకరికి చెక్కులను అందించారు. మొత్తం రూ. 61వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఎంతో మందికి లబ్ధిచేకూరుతుందన్నారు. వివిధ కారణాలతో అనారోగ్యం బారిన పడి, కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య చేసుకున్న వారికి ఈ పథంక ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు ఇట్టి చెక్కులను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, 4వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం, రెండో వార్డు కౌన్సిలర్ సుందర్‌సింగ్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**హుస్నాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి లకావత్ మానససుభాష్ గర్భిణీలు 27 వారాల పైబడిన 34 వారాల లోపుగల 15 మందికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ బి శ్రుతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 'గృహలక్ష్మి' కింద ఇళ్లు కేటాయించడం పట్ల హర్షం

### రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యుడు దేవి రవీందర్

**గజ్వేల్, జూన్ 30 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గృహలక్ష్మి పథ కం కింద నియోజకవర్గంలోని పలు మండలాలకు ఇళ్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యుడు దేవి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలకు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లను మంజూరు చేయా లని గతంలోనే మంత్రి హరీష్‌రావు గడా అధికారి ముత్యంరెడ్డికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 10 వేల ఇళ్లు మంజూరు కాగా నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే బిసి బంధు కింద ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లక్షరూపాయలు అందేలా ప్రణాళికలు జరుగుతున్నాయని, సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో అన్నికులాలకు మేలు జరుగుతుంద న్నారు. గృహలక్ష్మి పథకంకింద ఎంపికచేసి ఇళులల లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్,మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, గజ్వేల్ మండల అధ్య క్షుడు బెండె మధు, కొండపాక రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ దుర్గయ్య, మర్కుక్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక నేతలు కళ్యాణ్‌కార్ నర్సింగరావు, గుంటుకు రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దేవి రవీందర్


మైనంపల్లితో ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి

## మైనంపల్లిని కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి

**గజ్వేల్, జూన్ 30 (ప్రభాతవార్త):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం ప్రజ్ఞాపూర్‌కు వచ్చిన సందర్భంగా గజ్వేల్‌కు చెందిన ఆత్మకమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, బిఆర్ఎస్ నాయకుడు అజార్, బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాయిమహేష్‌లు కలిసి సన్మానించారు.

## మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా ర్యాలీ


మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట, జూన్ 30, ప్రభాతవార్త :** వెంకుగారి శ్రీధర్‌రెడ్డి నాయ కత్వంలో మైచమైన కుమార్ ఆధ్వర్యంలో రాయిలాపూర్ గ్రామంలోని 100 మంది మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా వారి నివాసానికి నేడు బయలు దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంఎస్ఎస్‌వో యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌సాగర్, పట్టణ అధ్యక్షుడు చింటూ, రాయిలాపూర్ మాజీ ఉప సర్పంచ్ పోచమైన కుమారస్వామి, వార్డు మెంబర్స్ ల్యాగల రాజు, కొమురి బిక్షపతి, సత్యం, చిరు యూత్ అధ్యక్షులు సార్గు యాదగిరి, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ప్రభాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోచమైన భూకర్ణ, రొడ్డ రాములు, గొల్ల మహేష్, వడ్ల శ్రీను, కుమ్మరి సురేష్, చాకలి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### అల్లాదుర్గం సిఐ జార్జ్


మాట్లాడుతున్న సిఐ జార్జ్

**టేక్మాల్ జూన్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పల్వంచ గ్రామంలో శుక్రవారం సాయంత్రం వంద మంది పోలీసులతో కార్డన్ సర్చ్ నిర్వహిం చారు. మెదక్ ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బెటాలియన్‌తో కార్డెన్ సర్చ్ నిర్వ హించారు ఈ సందర్భంగా అల్లాదుర్గం సిఐ జార్జ్ మాట్లాడుతూ పేపర్లు లేని బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనాలు నేరాలకు పాల్పడిన వారివి కావొచ్చునన్నారు. ఎలాంటి పేపర్లు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెర వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్ఐ రమేష్ అల్లాదుర్గం ఎస్ఐ, రేగోడ్ ఎస్ఐ సత్యనారాయణలతో పాటు తదితరులున్నారు.

## రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటుపై సిఎం దృష్టికి తీసుకెళ్లాలి

### ఎమ్మెల్సీతో మొరపెట్టుకున్న జేఏసీ నాయకులు


రెవెన్యూ డివిజన్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న జెఏసి నాయకులు

**రామాయంపేట, జూన్ 30, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయించాలని, అలాగే సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయించా లని స్థానిక జేఏసీ నాయకులు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని శుక్రవారం నాడు కలిసి కోరడం జరిగింది. అందుకు స్పందించిన ఎమ్మెల్సీ రామాయంపేట రెవెన్యూ డివిజన్ ప్రకటింప చేయిస్తానని హామి ఇవ్వడం జరిగింది. అలాగే మరికొన్ని మౌలిక వసతులను అడుగగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ఏర్పాట్లు చేయిస్తానని హామీఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు సుంకోజు దామోదర్‌చారి, పోచమ్మల శ్రీనివాస్, పోచమ్మల అశ్విని, చింతల శేఖర్, రేవెల్లి వినయ్‌సాగర్, రెడ్డమైన నరేష్, వెల్మల రమేస్ నవాత్ రాజు, చాకలి వెంకటి (వైఎస్), సురేష్‌నాయక్‌లతో పాటు జడ్పీటీసీ సభ్యులు పంజా విజయ్‌కుమార్, పుట్టి అక్షయ్‌కుమార్, ఎంపిటీసీ రాజిరెడ్డి, ఇతర నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టిటిడిపి జోరును ఎవరూ ఆపలేరు

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టి రాజుముదిరాజ్


వీరేష్‌ను సన్మానిస్తున్న టిటిడిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టి రాజు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 30, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జోరును ఎవరూ ఆపలేరని ఆ పార్టీ ప్రచార కార్యదర్శి పుట్టి రాజు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం టిటిడిపి జాతీయ కార్యదర్శిగా కాసాని వీరేష్‌ను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టిటిడిపికి చేసిన సేవలను గుర్తించి వీరేష్‌ను మాజీ సిఎం చంద్రబాబునాయుడు జాతీయ కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. దీనికి కార్యకర్తలు, కాసాని యువసేన నాయకులు బాణాసంచా పేలుస్తూ మిఠాయిలు పంచుతూ చేసుకున్న సంబరాలు అంబరాన్నితాకాయన్నారు. రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్, కాసాని వీరేష్ నాయకత్వంలో పార్టీ ముందుకు దూసుకుపోతుందన్నారు. ఈ సందర్భంగా వీరేష్‌ను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. వీరేష్‌ను సన్మానించిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు సత్తన్న, తలారి శ్రీకాంత్, అశోక్, పలారంబండి మధు, దూసకంటి వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు నరసింహారెడ్డి మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్ 30, ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి నరసింహారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆమె వెంట నాయకులు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, అరుణ, ప్రభాకర్, సుధాకర్ నాయక్, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



హత్యకు గురైన మహిళ శవాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి, సిఐలు

## హత్యకు గురైన గుర్తు తెలియని మహిళ

**జహీరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** గుర్తు తెలియని మహిళ మృతదేహం (20) (పూర్తిగా కాలిపోయిన స్థితిలో) గుర్తు తెలియని వ్య క్తులు హత్య చేసి తుంకుట గ్రామ శివారులో పారేసిపోయిన సంఘటనకు సంబంధించి డిఎస్‌పి వి రఘు కథనం ప్రకారం... తుకుంట గ్రామ శివారులో జాతీయ రహదారికి 3వందల మీటర్ల పరిసరాల్లో సగం మొగులయ్య వ్యవసాయ పొలం వద్ద (సర్వే నంబర్ 46)లో రోడ్డు పక్కలో ఎక్కడ చంపేశారో, ఎలా చంపేశారో తెలియదు కాని శవం పూర్తిగా కాలిపోయి గుర్తు పట్టే వీలులేకుండా ఉందన్నారు. శవాన్ని పెట్రోల పోసి తగులబెట్టినట్లు తెలుస్తోందన్నారు. మహిళ ఎత్తు అందాజ 5 పీట్లు ఉంటుందని, రెడ్ కాలర్ పంజాబి కాలిపోయి కొద్దిగా మిగిలి ఉందన్నారు. తుంకుట గ్రామ సర్పంచ్ కర్రె రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి వివరించారు.

## అల్లాదుర్గంలో ఇంటింటికి పర్యటించిన బిజెపి నాయకులు



సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్న బిజెపి నాయకులు

**అల్లాదుర్గం, జూన్ 30, ప్రభాతవార్త :**
అల్లాదుర్గంలో ఇంటింటికి బిజెపి పార్టీ సంక్షేమ పథకాల ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. మెదక్ ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాలా రాములు, పాల్గొని వారు మాట్లాడుతూ 9 ఏళ్ల బిజెపి పాలనలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను దేశ అభ్యున్నతి గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల బిజెపి నాయకులు కాశి బసవరాజ్, మండల నాయకులు రవి, నాగరాజు, భూమయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంత పద్మనాభస్వామి వార్షికోత్సవం

-ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



అనంత పద్మనాభ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జూన్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లి గ్రామంలో వెలిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు రావికోటి కుటుంబ సభ్యులు అభిషేకం, అలంకరణ చేసి వేద మంత్రాలు వల్లిస్తూ వైభవంగా పూజా కార్యక్రమాలు (పుజా పుణ్యాహవాచనం, మంటపరాధనా, సుదర్శన హోమం) నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పురోహితులు, ధర్మకర్తలు, రావికోటి రామశర్మ, రావికోటి సదాశివ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: పావని



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ శశికళ

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కలి ్పంచేందుకు కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులోని పటేల్‌నగర్‌లో శుక్రవారం ఆమె స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళలతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా రూ.10 లక్షలతో చేపట్టిన భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కాలనీలోని పలు వీధులలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ నుంచి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించి పనులు చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కాలనీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని, ప్రజాసమస్యలను తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె తెలిపారు. మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు పాల్గొన్నారు.

### గ్రూపు-4 పరీక్షలు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 30, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు-4పరీక్షలు (జులై 1న) శనివారం జరుగుతున్నందున దీనికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి టిఎస్ పిఎస్‌సి చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సభ్యులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూలై 1న శనివారం గ్రూపు-4పరీక్షలు జరుగను న్నందున ఏర్పాట్లపై తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పలు అంశాలపై చైర్మన్ పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమో య్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ జూలై 1న గ్రూపు-4పరీక్షలు ప్రశాంతంగ సజావుగా జరిగేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. టిఎస్‌పిఎస్‌సి సూచనల ప్రకారం అధికారులు ముందస్తు కార్యచరణతో అన్ని రకాల పకడ్బందీగ చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగ 56రూట్లలో గ్రూపు-4 పరీక్షలకు సంబంధించి 187పరీక్షా కేంద్రాలలో పరీక్షలను నిర్వహించటం జరుగుతుందని ఈ పరీక్షలకు 90,220 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వివరించారు.



యుజిడి పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్, అధికారుల దృశ్యం

## రూ.28లక్షలతో ప్రహారి గోడ నిర్మాణానికి శ్రీకారం

-యుజిడి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, జూన్ 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో పార్కు స్థలంలో 28లక్షల రూపాయల నిధులతో ప్రహారిగోడ నిర్మాణానికి స్థానిక కార్పోరేటర్ పుష్ప నగేష్ శుక్రవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కోరల నుంచి విడిపించి ప్రహారి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకుని పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**యుజిడి పనులను పరిశీలించిన కార్పొరేటర్**

డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో డ్రైనేజి సమస్య పరిష్కారానికి 50 లక్షల రూపాయలతో యుజిడి పనులు కొనసాగుతుండగా శుక్రవారం కార్పోరేటర్ పుష్ప నగేష్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తి కావస్తున్న పనులను పరిశీలించారు. కాలనీలో త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, విఠల్, బాల్‌రెడ్డి, కృష్ణరెడ్డి, అరుణ్ సింగ్, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వైభవంగా ఆషాడమాస ఉత్సవాలు

-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో సామూహిక పారాయణం చేస్తున్న మహిళలు

**జహీరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ఆశాడ మాస తొలి, ద్వాదశ ఏకాదశి పర్వదినాలను పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగ సమేత ఉమా మహేశ్వర ఆలయంలో ఉత్సవాలను రెండు రోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. ఆశాడ తొలి ఏకాదశిని పురష్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలి ఏకాదశిని పురష్కరించుకుని భక్తులు ఉపావాస దీక్షలతో స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ద్వాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని పట్టణంలోని పలు వీధులలో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా విష్ణు సహస్రనామాల, భగవద్గీత శ్లోకాల పారాయణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి మహామంగళ హారతి అందించి భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బెజుగం రాజగోపాల్, నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి క్రిష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు మారం వార్ కల్పన, ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం అధ్యక్షులు కల్వ సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ప్రేమలత



గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి నియామక పత్రాన్ని అందజేస్తున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా చెవి టి ప్రేమలతను నియమిస్తూ పార్టీ జిల్లా రాజనొల్ల లక్ష్మీ నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు పార్టీకి కట్టు బడి పని చేస్తూ మున్సిపాలిటిలో పార్టి అభివృద్ధికి తన శాయ శక్తులు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టి నాయ కులుతదితరులు పాల్గొన్నారు.

### గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మరీలు

గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మరీలును నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ పత్రాన్ని టిపిసిసి సీనియ ర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి శుక్రవారం ఆమెకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా గణేష్



నియామక పత్రాన్ని అందుకుంటున్న చిట్టిమిల్ల గణేష్

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త :**
పద్మశాలి సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా మేడ్చల్ మండ లంలోని మునీరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్టిమిల్ల గణేష్ నియమి స్తూ అఖిల బారత పద్మశాలి సంఘం అద్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మచ్చ ప్రభాకర్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. నగరంలోని పద్మశాలి భవణ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమ అనంతరం గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమిం చినందుకు సంఘం అభివృద్ధి అహర్నిషలు కృషి చేస్తానని, పద్మశాలి కులస్తుల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు తన వంతు సహకారం అందజేస్తానని తెలిపాడు.

### బిఎస్‌పి మండల అధ్యక్షుడిగా తుడుం సత్యనారాయణ

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల బిఎస్‌పి అధ్యక్షుడుగా మేడ్చల్ పట్టణానికి చెందిన తుడుం సత్యనారాయ ణను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్ నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టి ప్రధాన కార్యదర్శి ఇటుకల అంబేద్కర్, కోశాదికారి శ్రీహరి, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్

# మాజీ సర్పంచ్ హన్మంత్ నర్సింగరావు మృతి

### సంతాపం తెలియజేసిన ప్రముఖులు

**నర్సాపూర్, జూన్ 30.ప్రభాతవార్త:** రాజకీయ దురందరుడు సీనియర్ నాయకులు నర్సాపూర్ మాజీ సర్పంచ్ హన్మంతు నర్సింగరావు(86) హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. రాజకీయ నేపద్యం ఉన్న నర్సింగరావు తొలితెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేశారు. అంతేగాక నర్సాపూర్ సర్పంచ్‌గా పదవిని చేపట్టి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదిం చుకున్నారు. అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ విఠల్‌రెడ్డి కి సన్నిహితంగా ఉంటు రాజకీయంగా ఎదిగారు. నర్సాపూర్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. అటుతర్వాత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు తెలుగు దేశం పార్టీలో చేరి ఆ పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారు. అనంతరం ప్రసుత్త ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సన్నిహితంగా ఉంటు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ భలోపేతం కోసం ఆయన కృషి చేశారు. కాగా ఆయన గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైన నర్సింగరావు ఇంటి వద్దనే ఉంటు చికిత్సలు చేయించుకుంటున్నారు. అయితే గురువారం ఆయన పరిస్తితి విషమించడంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మాజీ సర్పంచ్ హన్మంతు నర్సింగరావు మృతి చెందడంతో నర్సాపూర్ పట్టణంలో విషాదచాయలు అలుముకున్నాయి. స్వర్గీయ మాజీ సర్పంచ్ నర్సంగరావు అంత్యక్రియలు ఆదివారం నిర్వమించనున్నట్లు



మాజీ సర్పంచ్ హన్మంత్ నర్సింగరావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితర నాయకులు

ఆయన పెద్ద కుమారుడు టిడిపి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ హన్మంతు వెంకటరమణారావు తెలిపారు. మాజీ సర్పంచ్ మృతి చెందడం పట్ల స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి నర్సింగరావు బౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన నర్సాపూర్ సర్పంచ్‌గా చేసిన సేవలను కొనియాడారు. ఒక మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయామని నర్సింగరావు మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్ పాటు టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నర్సాంగరావు మృతికి సంతాపం తెలియజేసి నివాళులర్పించారు.

# ఆపదలో ఉన్నవారికి అపన్నహస్తం సిఎంఆర్‌ఎఫ్

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి



సిఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, జూన్ 30, ప్రభాతవార్త:** సిఎం ఆర్‌ఎప్ పథకం ఆపదలోనున్న వారికి అపన్నహస్తం లాంటిదని రాష్ట్ర మహిళాకమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. వివిద అనారోగ్యా కారణాల వల్ల చికిత్సలు చేయించుకున్న అనంతరం సిఎంఆర్‌ఎఫ్ కు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి సిపార్స్ మేరకు దరకాస్తు చేసుకొని మంజూరైన లబ్దిదారులకు శుక్రవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలోఅచ్చంపేట, సిరిపుర, జక్కపల్లి, గంగారం, నాగ్సాన్‌పల్లితో పాటు నర్సాపూర్ గ్రామాలకు చెందిన లబ్దిదా రులకు మొత్తం 4 లక్షల రూపాయిల చెక్కులను రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికంలో ఉండి అతికష్టం మీద వైద్యం చేయించుకున్న, చేయించుకుంటున్న వారికి ఆర్థిక సహాయం భరోసా అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించిన మంచి సదవకాశమని అన్నారు. అత్యవసర సందర్భాలలో ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడ వైద్యం చేయించుకున్న పేదలకు చేదోడుగా ఉండాలని సిఎంఆర్‌ఎప్ కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ పేదల బతుకులను మార్చాలన్న ఆలోచనతోఅనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సిఎం ఆర్‌ఎప్ చెక్కుల నిధులను అబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జగన్నాథం, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన అభిమానులు

**కడ్తాల్,జూన్ 30 ప్రభాతవార్త :**
ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, తండా లను విస్తృతంగా పర్యటించి అభాగ్యులకు ఆపన్నహస్తం అందించారు. గూడు నీడలేని పేద ప్రజలకు సొంతింటి నిర్మాణం చేసి ఆదుకున్నారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణ అందించి వారికి యూనిఫాం బుక్స్ అందజేశారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి నీటిని అందించారు. అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేంద ౯ర్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కలిసి ఇకనుండి ప్రత్యక్ష రాజకీయా ల్లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఢిల్లీ నుండి శుక్రవారం కడ్తాల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికి గజమాల తో సన్మానించి ముచ్చర్ల గేట్‌నుండి తలకొండపల్లి చౌరస్తా వరకు టపాసులు కాలుస్తూ కళాకారులతో కల్వకుర్తి నియోజకవర్గం నుచి కాంగ్రెస్ పార్టీ అభిమాను లు, ఐక్యత ఫౌండేషన్ మహిళలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనం తరం మైసిగండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడినుండి భారీ ర్యాలీలో కల్వకుర్తి బయలుదేరా



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గజమాలతో సన్మానించి స్వాగతం పలుకుతున్న అభిమానులు

రు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ, సర్పంచ్‌లు శంకర్, పాండు నాయ క్, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లను అందజేస్తున్న రవిగౌడ్

**సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు**

### ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరం : ఏఎంఓ రవిగౌడ్

**పెద్దేముల్, జూన్ 30, ప్రభాతవార్త:**
పాఠశాలల సమగ్ర సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేసేం దుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరమని డిఈఓ కార్యాలయం ఏఎంఓ రవిగౌడ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా విద్యా దికారి కార్యాలయంలో పెద్దేముల్ మండలంలోని 46 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏఎంఓ రవిగౌడ్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మా ట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల వివరాలు, రోజు వారి మధ్యాహ్న భోజనం నమోదు, యుడైస్ వివరాలు, పాఠ్యపుస్తకాల లోని క్యూఆర్ కోడ్‌స్కాన్ చేయడం ద్వారా పాఠాలు కూడా తరగ తి గదిలో వినిపించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, నవీన్‌కుమార్, నర్సిములు, రమణరావు, వారిజ, పులిందర్‌రెడ్డి, అనురాధ, రాధ, సంగప్ప, సునిత, ప్రణయ్, బాగ్యలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వంశరాజ్ వారిని భాగం చేయాలి

- యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధీమ గణేష్

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకాలలో వంశరాజ్ వారిని భాగం చేయాలని వంశరాజ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధీమ గణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ యువజన అధ్యక్షుడు ధీమ గణేష్‌ను శుక్రవారం ఆ సంఘం యువకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దీమ గణేష్ మాట్లాడు తూ...రాష్ట్రంలో వంశరాజ్ కులాస్తులకు జనాభా ప్రతిపాదిన అన్ని విధాలుగా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంబీసీలో మాకు ఇచ్చే రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంశరాజ్ వంశస్తులందరిని, యువకు లను కలుపుకొని వంశరాజ్ ఉన్నతికై కృషి చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర సంఘం తన పై నమ్మకంతో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు ఈ సంద ర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. తన అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న యువతకు, నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాస్లాబాద్, అయ్యవారిపల్లి, పీర్జాపూర్ తదితర గ్రామాల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధీమ గణేష్‌ను సన్మానిస్తున్న యువకులు



వెంకటేశ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ మండల టిడిపి నాయకులు

### మేడ్చల్ టీడీపీ ఇంచార్జ్ వెంకటేశ్‌కు సన్మానం

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:**
మేడ్చల్ నియోజకవర్గం టీటీడీపీ ఇంచార్జ్‌గా నియమితులైన సుంకరి వెంకటేశ్‌ను శుక్రవారం ఘట్‌కేసర్ మండల పార్టీ నాయ కులు సన్మానించారు. మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ అధ్యక్షతన మండల, మున్సిపాలిటీల నాయకుల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ బలోపేతం చేయడానికి సంబంధించిన విషయాలపై నాయకులు చర్చించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన మేడ్చల్ ఇంచార్జ్ సుంకరి వెంకటేశ్‌ను నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజక వర్గంలో పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఉపా ధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు ఎండీ. యాసీన్, టి.మహేశ్, పాటి సురేందర్‌రెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షు లు ఎస్.కృష్ణారావు, జి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### అబివృద్ధి కార్యక్రమాలపై గడపగడపకు బిజెపి

**దోమ.జూన్ 30 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు తెలియ జేస్తున్నామని దోమ మండల బిజెపి అధ్యక్షులు శేరి రాంరెడ్డి, జిల్లా నాయకులు అజయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు దోమ మండల పరిదిలోని దొంగయెన్కెపల్లి గ్రామములో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ సందర్భముగ వారు మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అబియాన్ కార్యక్రమములో బాగంగ ప్రదానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాలు అబివృద్ధి చేసిన పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఆంజనేయులు, నాగేంద్రం, మణికంఠ, శివాజీ, రాఘవరెడ్డి, గోపాల్, మల్‌రెడ్డి, అనిల్‌కుమార్, కార్యక్తలు పాల్గొన్నారు.



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు